**ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ యువతిని కాపాడిన పోలీసులు**

తిరుమల, ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న మహిళ ప్రాణాలను పోలీసులు కాపాడారు. × తన సోదరి ఆత్మహత్యాయత్నం చేసుకుంటు ఉంది అని బెంగళూర్ నుండి తిరుపతి పోలీస్ కంట్రోల్ రూమ్ కు వాట్సప్ ద్వారా ఫిర్యాదు వచ్చింది. సకాలంలో పోలీసుల బృందం స్పందించి టీటీడి విజిలెన్స్ సహాయంతో సత్వర చర్యలు తీసుకోవడంతో ప్రాణనష్టం తప్పింది. తక్షణ స్పందనతో నిండు ప్రాణాలు కాపాడి ప్రాణం పోసారు. కుటుంబ వ్యక్తిగత కారణాలతో మహిళ ఆత్మహత్యాయత్నం చేసినట్లు సమాచారం. ఫోన్ నెంబర్ ఆధారంగా లొకేషన్ గుర్తించి, టీటీడి విజిలెన్స్ వారి సహకారంతో మెట్టు మార్గంలో గుర్తించి కాపాడారు.


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.LL.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 01-12-2024 సంపుటి : 06 సంచిక : 62 పేజీలు : 8 వెల : రూ 3-00


# ఫెంగల్ తుఫాను ఎఫెక్ట్..




అమరావతి : నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం ఫెంగల్ తుపానుగా మారింది. గంటకు 12 కిమీ వేగంతో తుపాను ప్రస్తుతం పుదుచ్చేరికి 150 కి.మీ దూరంలో , చెన్నైకి 140 కి.మీ దూరంలో కేంద్రీకృతమైంది. ఈరోజు సాయంత్రానికి తుపానుగా తీరం దాటే అవకాశముందని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. తుపాను ప్రభావంతో దక్షిణకోస్తా, రాయలసీమలో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతాయని తెలిపారు. తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాల తీరం వెంబడి 70 నుంచి 90 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని పేర్కొన్నారు. వాయుగుండం కారణంగా నెల్లూరు, చిత్తూరు , కడప జిల్లాల్లో ఫ్లాష్‌ఫ్లడ్‌కు అకాశముందని హెచ్చరికలు రావడంతో ఏపీ సర్కార్ అప్రమత్తమయ్యింది. పెంగల్ తుపాన్ ప్రభావంతో తిరుమలలో నిన్న

## మొదలైన వర్షాలు.. సీఎం చంద్రబాబు సమీక్ష

రాత్రి నుంచి భారీ ఈదురుగాలులతో వర్షం పడుతుంది. నెల్లూరు జిల్లాలో కావలి, అల్లూరు, దరదర్తి, బోగోలు మండల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. తుమ్మలపెంట సముద్రతీరం వద్ద అలలు ఎగిసిపడుతున్నాయి. ఫెంగల్ తుపాన్ ప్రభావం కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకావముందని వాతావరణశాఖ హెచ్చరికల మేరకు ఏపీ ప్రభుత్వం అప్రమత్తమయ్యింది. ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం విపత్తు నిర్వహణ శాఖ, కలెక్టర్లు, సీఎంవో రియల్ టైం గవర్నెన్స్ అధికారులతో సమీక్షను నిర్వహించారు. తుపాను కారణంగా అన్ని స్థాయిల్లో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసి చర్యలు చేపట్టాలని, ఆర్టీజీ ద్వారా నిరంతర పర్యవేక్షణతో ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఆకస్మిక వరదల సూచన దృష్ట్యా డిజాస్టర్ టీమ్‌ను సిద్ధంగా ఉంచాలని, ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. సహాయక చర్యలు, పునరావస కార్యక్రమాలకు సమాయత్తం కావాలని . రైతులకు తుపాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేయాలని సూచించారు.

# రేషన్ బియ్యం వ్యాపారులను వదిలిపెట్టం : చంద్రబాబు




అమరావతి : రేషన్ బియ్యాన్ని ఇతర దేశాలకు తరలిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీ సీఎం చంద్రబాబు హెచ్చరించారు. అనంతపురం జిల్లా నేమకల్లు గ్రామంలో శనివారం పింఛన్లను పంపిణీ చేసి గ్రామ సభలో మాట్లాడారు. పేద ప్రజలకు అందించే రేషన్ బియ్యాన్ని కొందరు వ్యాపారులు అధిక ధరకు కొనుగోలు చేసి విదేశాలకు తరలించి కోట్లు గడిస్తున్నారని పేర్కొన్నారు. రేషన్ బియ్యం వ్యాపారులను వదిలిపెట్టబోమని అన్నారు. వైసీపీ పాలనలో వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. తవ్విన కొద్దీ తప్పులు బయటపడుతున్నాయని, ఎక్కడ చూసిన అప్పులే సృష్టించారని ఆరోపించారు. వైసీపీ పాపాలు భయట పడుతున్నాయని, ఐదేండ్లలో రూ. 10 లక్షల కోట్లు అప్పు చేశారని మండిపడ్డారు. ఇష్టానుసారంగా అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు అడుగులు వేస్తున్నామని అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు కల్పించనున్నామని తెలిపారు. సంపద సృష్టించాలంటే అభివృద్ధి జరుగాలని, వచ్చిన సంపదను పేదలకు పంచి ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పింఛన్లు అందిస్తున్నామని వెల్లడించారు. నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామని వివరించారు. మద్యం దోపిడికి అడ్డుకట్టవేశామని తెలిపారు. ఎక్కడైనా బెల్ట్‌షాపులు పెడితే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రకృతి ఇచ్చిన ఇసుకను వైసీపీ పాలకులు వ్యాపారంగా చేసుకుని వేల కోట్లాది రూపాయలు సంపాదించుకున్నారని ఆరోపించారు.

## డిప్యూటీ సీఎంగా.. పవన్ కల్యాణ్‌కు ఆ అర్హత ఉంది.. పురంధేశ్వరి ఆసక్తికర వ్యాఖ్యలు



అమరావతి : బియ్యం అక్రమ రవాణాపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చర్యలు సరైనవే అని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పీడీఎస్ బియ్యంపై తాము కూడా ప్రశ్నించామని గుర్తుచేశారు. ఇప్పుడు బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు పవన్ కల్యాణ్ చూపించిన చొరవ సంతోషకరమని అన్నారు. డిప్యూటీ సీఎం హోదాలో ఎక్కడికైనా వెళ్లి విచారణ చేసే అర్హత పవన్ కల్యాణ్‌కు ఉందని స్పష్టం చేశారు. విజయవాడలో బీజేపీ రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ శనివారం ఉదయం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ సంస్థాగత ఎన్నికలపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా బీజేపీకి ఆదరణ పెరుగుతోందని తెలిపారు. ఏపీలో మూడు బలమైన పార్టీలు ఉన్నా సరే బీజేపీలో 25 లక్షల మంది చేరారని పేర్కొన్నారు. సంస్థాగత ఎన్నికలు, పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని కార్యకర్తలకు సూచించారు. అదానీ వ్యవహారంలో జగన్ మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని పురంధేశ్వరి అన్నారు. అదానీతో జగన్ ఒప్పదంపై అమెరికా లేఖను పూర్తిగా చదవాలని సూచించారు. అమెరికా రాసిన లేఖలో 4 రాష్ట్రాల పేర్లు ఉన్నాయని తెలిపారు. ఇదంతా జగన్‌కు తెలియకుండానే జరిగిందా అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# పోటీ అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమతుల్యత పాటించాలి : సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం కీలక సూచనలు చేసింది. కేంద్ర సంస్థల అధికారులు రాష్ట్ర పోలీసులచే దర్యాప్తు చేయబడిన, దర్యాప్తు చేస్తున్న కేసుల్లో పోటీ అంశాల మధ్య సమతున్యతను పాటించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. ఈడీ అధికారి అంకిత్ తివారీ లంచం కేసు విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. సమాఖ్య నిర్మాణంలో, ప్రతి భాగం ప్రతి భాగం దాని గుర్తింపు, అధికార పరిధిని కలిగి ఉండేలా చూసుకోవాలని చెప్పింది. ఒక రాష్ట్రం ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వ అధికారులను అరెస్ట్ చేయాలని నిర్ణయించుకుంటే.. అది రాజ్యాంగ సంక్షోభానికి దారి తీస్తుందని కోర్టు పేర్కొంది. అలాంటి పరిస్థితిలో రాష్ట్రానికి ప్రత్యేక అరెస్టు అధికారం ఉందని చెబితే, అది సమాఖ్య నిర్మాణానికి ప్రమాదకరమని.. అయితే తమ పరిధిలోని కేసును దర్యాప్తు చేసే అధికారాన్ని రాష్ట్ర పోలీసులకు లేకుండా చేయడం సరికాదని కూడా ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులో ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు.. ఈ పోటీ అంశాల మధ్య సమతుల్యతను సాధించేందుకు ఇరుపక్షాల వాదనలు పరిశీలిస్తామని చెప్పింది. విచారణలో నిందితుడు తన పక్షాన్ని ప్రదర్శించలేనప్పటికీ, న్యాయమైన దర్యాప్తునకు ఆయనకు హక్కు ఉందని పేర్కొంది. కేసు విచారణను జనవరిలో విచారించనున్నట్లు తెలిపింది. లంచం ఆరోపణలపై అంకిత్ తివారీకి సుప్రీం మార్చి 20న మధ్యంతర బెయిల్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. అంకిత్ తివారీ కేసు దర్యాప్తును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. అంకిత్ తివారీని తమిళనాడు విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ డైరెక్టరేట్ (ఆఎంఅ) లంచం ఆరోపణలపై అరెస్టు చేసింది. మధురైలోని ఈడీ సబ్ జోనల్ కార్యాలయంలో విధుల్లో ఉన్న అంకిత్ తివారీ 2023 డిసెంబర్ 1న తమిళనాడుకు చెందిన ప్రభుత్వ అధికారి నుంచి రూ. 20లక్షలు లంచం తీసుకుంటుండగా అరెస్టు చేసినట్లు డీవీఏసీ పేర్కొంది. ఆ తర్వాత ఈడీ తమిళనాడు పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది.

# ఏపీలో కూటమి సర్కార్‌కు వైసీపీ మాజీ మంత్రి హెచ్చరిక


అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీ కార్యకర్తలపై పెడుతున్న కేసులపై వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి పేర్నినాని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఏపీలోని కృష్ణా జిల్లాలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలీసుల చేత పాత కేసులను తిరగదోడించి తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు. వైసీపీకి చెందిన అమాయకులపై కేసులు బనాయించడం దారుణమని అన్నారు. చంద్రబాబు ఎల్లకాలం సీఎంగా ఉండరన్న విషయాన్ని అధికారులు , పోలీసులు గ్రహించాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయని పేర్కొన్నారు. ఇచ్చిన హామీల నుంచి తప్పించుకోవడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఎప్పుడూ ఏదో ఒక సంచలన ఆరోపణలు చేస్తూ వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌పై బురద చల్లుతున్నారని పేర్కొన్నారు. రెడ్‌బుక్ పేరిట భయాందోళనలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు.



# ప్రధాని మోడీ, అదానీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు: రాహుల్ గాంధీ

కొజికోడ్: ప్రధాని నరేంద్ర మోడీ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శనివారం ఆరోపించారు. "లోక్ సభలో మేము రాజకీయ సిద్ధాంతాలపై పోరాడుతున్నాము. మేమేమో అనుభూతులు, భావోద్వేగాలు, ప్రేమ?వంటి వాటి గురించి మాట్లాడుతున్నాం. కానీ వారేమో విద్వేషం, క్రోధం, విభజన, హింస గురించి మాట్లాడుతున్నారు. అందరినీ సమానంగా చూడాలని రాజ్యాంగం చెబుతోంది. ఇతర భారతీయలకు భిన్నంగా అదానీని మాత్రం ప్రత్యేకంగా చూస్తామని ప్రధాని మోడీ అంటున్నారు" అని రాహుల్ గాంధీ వాయనాడ్ లో జరిగిన బహిరంగ సభలో తెలిపారు. "అమెరికా అదానీని ఆరోపిని చేసినప్పటికీ, దోషిగా చేసినప్పటికీ అదేమంత విషయం కాదని మోడీ అంటున్నారు. మన దేశంలో మాత్రం అతడిని దోషిని చేయమంటున్నారు" అని రాహుల్ గాంధీ అన్నారు. లంచం కేసులో అమెరికా ప్రాసిక్యూటర్లు అదానీని దోషిగా తేల్చారు. ఆయనపై కేంద్రం కఠిన చర్యలు చేపట్టాలని కాంగ్రెస్, ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. రాహుల్ గాంధీ బిజెపి మీద దాడి చేస్తూ వారి వద్ద డబ్బు, ఇంటెలిజెన్స్ సంస్థలు, సిబిఐ, ఈడి, ఐటి వంటివన్నీ ఉన్నాయి. కానీ మా దగ్గర కేవలం ప్రజల భావోద్వేగాలున్నాయి. మేము బిజెపి సిద్ధాంతాలను ఓడిస్తామన్న విశ్వాసం మాకుంది" అన్నారు. "ప్రియాంక గాంధీ మీ పార్లమెంటు ప్రతినిధి. మీరామెను ఎన్నుకున్నారు. ప్రజల్లో ఉన్న అభిమానం ప్రియాంక గాంధీని ఎంపీని చేసిందని నేను భావిస్తున్నాను" అంటూ రాహుల్ గాంధీ తెలిపారు.

# డిసెంబరు 7 వ తేదీన మెగా పేరెంట్స్ టీచర్ల మీటింగ్ డే ను ఉత్సాహ భరితమైన వాతావరణంలో నిర్వహించాలి



కర్నూలు, నవంబర్ 30: డిసెంబరు 7 వ తేదీన మెగా పేరెంట్స్ టీచర్ల మీటింగ్ డే ను ఉత్సాహ భరితమైన వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విద్యా శాఖాధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం మెగా టీచర్స్ పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ డే అపార్ కార్డుల జనరేషన్ పురోగతిపై సబ్ కలెక్టర్, ఆర్ డి వో లు, ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెగా పేరెంట్స్

## అపార్ ఐడి జనరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## విద్యా శాఖాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

టీచర్లు మీటింగ్ విద్యార్థుల వికాసానికి, విద్యా ప్రమాణాల మెరుగుదలకు తోడ్పడుతుందన్నారు.. ఈ మీటింగ్ కు స్కూల్ లోనే ఆహ్వాన పత్రికలను రూపొందించి విద్యార్థుల తల్లిదండ్రులను, ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని కలెక్టర్ సూచించారు. పూర్వ విద్యార్థులను కూడా ఈ కార్యక్రమానికి ఆహ్వానించాలని కలెక్టర్ ఆదేశించారు.. తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు విద్యార్థుల పురోగతి, ఎదుర్కొంటున్న అడ్డంకులు, విద్యార్థి సాధించిన విజయాలపై చర్చించాలని కలెక్టర్ ఆదేశించారు. తల్లుల కోసం రంగోలి పోటీలు, తండ్రుల కోసం టగ్-ఆఫ్-వార్ పోటీలు నిర్వహించి పాఠశాలలో ఆనందకరమైన వాతావరణాన్ని సృష్టించాలని కలెక్టర్ సూచించారు.. బ్యానర్లు, పోస్టర్లు, ఫ్లెక్సీలు ఉండకూడదన్నారు.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులకు బడిలో ఉన్న మధ్యాహ్న భోజనాలు అందించాలని సూచించారు.. అపార్ కార్డుల జనరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ కు సంబంధించి ఆధార్ సక్రమంగా ఉన్నవి 8800, ఆదోని మున్సిపాలిటీకి సంబంధించి 7300 పెండింగ్ ఉన్నాయని, వీటిని త్వరితగతిన జనరేట్ చేయాలని కలెక్టర్ మునిసిపల్ కమిషనర్ లను, ఆదేశించారు. అలాగే కల్లూరు, కర్నూలు మండలాల్లో ఎమ్మిగనూరు అర్బన్ లో కూడా ఆధార్ సక్రమంగా ఉన్న అపార్ జనరేషన్ కార్డులు ఎక్కువగా పెండింగ్ ఉన్నాయని, వేగవంతంగా వాటిని పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమున్న చోట ఆధార్ సెంటర్లను పెంచాలని కలెక్టర్ ఆదేశించారు.

# సంపాదకీయం

ఆదివారం 01-12-2024

## దేశరాజధాని మార్పు అవసరమా....

దేశ రాజధాని అంటే ఎలా ఉండాలి.. పచ్చటి ప్రదేశాలు, ఎత్తయిన నిర్మాణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆహ్లాదమైన ప్రదేశాలు.. ఇలా కానీ మన భారతదేశ రాజధాని మాత్రం దీనికి భిన్నం. ఇక్కడ అంతా కాలుష్యమే.. ప్రాణవాయువు సైతం కలుషితమే. ఇక్కడి కాలుష్యం రాను రాను ఢిల్లీ వాసుల ఆయుష్షు తగ్గించుకుంటూ వెళ్తోంది. చలికాలం వచ్చిందంటే చాలు ఎయిర్ క్వాలిటీ ఇండక్స్ లో గాలి నాణ్యత పడిపోతూనే ఉంటుంది. దిన దిన శ్వాస పీల్చుకోవాలన్నా ఇబ్బంది తప్పదు. ప్రక్షాళనకు చాలా మార్గాలు అన్వేషించారు. ఒకసారి సరి సంఖ్య, బేసి సంఖ్యలో వాహనాలకు అనుమతిచ్చారు. అయినా ఎయిర్ పొల్యూషన్ లో మాత్రం పెద్దగా మార్పు లేదు. రాజధానే ఇలా ఎలా అన్న ప్రశ్నలు తరుచూ ప్రజా ప్రతినిధులు, నేతలకు కలుగుతోంది. అయితే ఇదేదో నెలల సమస్య కాదు పదేళ్లకు పైగా ఇదే సమస్య. ఒక సిగరేట్ పీల్చే సాధారణ వ్యక్తి ఊపిరితిత్తులు ఎలా ఇన్ ఫెక్షన్ కు గురవుతాయో ఢిల్లీలో ఉంటూ సిగరేట్ అలవాటు లేని వారి లంగ్స్ కూడా అలాగే ఉంటాయని నిపుణులు చెప్తున్నారు. చలికాలంలో ఢిల్లీలో పరిస్థితి మరింత దిగజారుతుంది. గాలిలో నాణ్యత 420పైగా పడిపోతుంది. మనిషికి మనిషి కనపడనంత దట్టమైన పొగమంచు కమ్ముకుంటుంది.మరి ఒక్క ఢిల్లీకే ఎందుకంత దుస్థితి అంటే శాస్త్రవేత్తలు చెప్తున్నది ఆశ్చర్యం కలిగిస్తుంది. ఢిల్లీ కాలుష్యాన్ని ఆకర్షించేదిగా ఉంటుందట. దేశంలో వివిధ ప్రాంతాల్లో కలుష్యం మెల్లగా ఢిల్లీకి చేరుతుందట. ఇది ఎంత వరకు నిజమో తెలియదు కానీ పరిస్థితులు చూస్తే అలానే కనిపిస్తున్నాయి. కశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా రాజధానిని ఢిల్లీ నుంచి మార్చాలని కోరారు.బడులకు సెలువులు, ప్రజా రవాణా నిలిపివేతలు నిరంతరం కొనసాగుతున్నాయంటే ఇక ఢిల్లీ రాజధానిగా ఏ మాత్రం సేఫ్ కాదని కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ అంటున్నారు. వీరి వ్యాఖ్యల నేపథ్యంలో రాజధానిని మార్చడం ఎలా అవుతుందో కొంత వరకు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..మన ఢిల్లీ లాగానే ఒకప్పుడు చైనా రాజధాని బీజింగ్ లో సమస్య ఉండేది. కానీ బిలియన్ల కొద్దీ ఖర్చు, ఏడేళ్ల కఠిన శ్రమతో ఆ పరిస్థితిలో మార్పు వచ్చింది. కానీ మన దేశంలో అది మరింత కష్టంతో కూడుకుంది. దేశ రాజధానిని మార్చాలంటే చాలా ఇబ్బందితో కూడుకుంది. ఎందుకంటే ఇన్ ఫ్రా స్ట్రక్చర్, ప్రభుత్వ కార్యాలయాలు, చట్ట సభలు ఏర్పాటు చేయాలి అది అంత సులువు కానేకాదు. గుజరాత్ లో అహ్మాదాబాద్ అత్యంత కాలుష్య కూపంలో ఉండడంతో గాంధీ నగర్ ను నిర్మించారు. అంటే అది ఒక రాష్ట్రానికి సంబంధించి కాబట్టి నడుస్తుంది. కానీ ఇది దేశానికి సంబంధించి కాబట్టి మరింత శ్రమించాల్సి వస్తుంది.ఇండోనేషియా లాంటి చిన్న దేశం తన రాజధానిని జకార్త నుంచి బోర్నియోకు మార్చుకుంది. దీనికి సుమారు 40 మిలియన్ల డాలర్లకు పైగా ఖర్చు వచ్చింది. ఇక అదే మన దేశమైతే వందలు, వేలు దాటి పోతుంది. ఎందుకంటే పార్లమెంట్ భవనాల నిర్మాణం, ప్రభుత్వ కార్యాలయాలు, మౌలిక వసతులు ఇలా చాలా నిర్మించాలి. ఇదంతా అయ్యే పని కాదు. చాలా వరకు ఖర్చు అవుతుంది. ఇక అంత కన్నా మరింత కఠిన నిబంధనలు తీసుకువచ్చి ఢిల్లీ కాలుష్యాన్ని తగ్గిస్తే ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బంది లేకుండా ఉంటుంది..దీపావళి వేడుకల అనంతరం ఢిల్లీ నేషనల్ క్యాపిటల్ రీజియన్(ఎన్సీఆర్) 388 పాయింట్లతో కాలుష్యంలో ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో నిలిచినట్లు స్విస్ సంస్థ ఐక్యూ ఎయిర్ వెల్లడించింది. టపాకాయలు కాల్చడం వల్ల ఏర్పడే కాలుష్యం కారణంగా పిఎం(పార్టిక్యులేట్ మ్యాటర్) 2.5 స్థాయిలు గణనీయంగా పెరిగాయి. పిఎం అంటే, పిఎం అంటే పార్టిక్యులర్ మ్యాటర్ (కణ కాలుష్యం అని కూడా అంటారు). గాలిలో కనిపించే ఘన కణాలు, ద్రవ బిందువుల మిశ్రమం ఇది. పిఎం 2.5 అంటే సాధారణంగా 2.5 మైక్రోమీటర్లు, చిన్న వ్యాసం కలిగిన సూక్ష్మమైన పీల్చదగిన కణాలు అనారోగ్యకరమైన పిఎం 2.5 స్థాయిలను పీల్చడం వల్ల గుండె జబ్బులు, ఆస్తమా, తక్కువ బరువుతో పిల్లలు పుట్టడం వంటి ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. అనారోగ్య స్థాయిలు దృశ్యమానతను తగ్గిస్తాయి. గాలి మబ్బుగా కనిపించేలా చేస్తుంది. నిర్మాణ ప్రదేశాలు, పల్లపు ప్రదేశాలు, వ్యవసాయం, అడవి మంటలు, బ్రష్/ వ్యర్థాలను కాల్చడం, పారిశ్రామిక వనరులు, బహిరంగ ప్రదేశాల నుంచి గాలికి వచ్చే దుమ్ము, పుప్పొడి, బ్యాక్టీరియా శకలాల నుంచి విడుదలవుతుంది. పిఎం నేరుగా మూలాల నుంచి (ప్రాథమిక కణాలు) విడుదల చేయవచ్చు. లేదా సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్, కొన్ని కర్బన సమ్మేళనాలు తదితర వాయువుల(సెకండరీ పార్టికల్స్) రసాయన ప్రతి చర్యల ద్వారా వాతావరణంలో ఏర్పడవచ్చు. ఈ సేంద్రీయ సమ్మేళనాలు చెట్లు, వృక్షసంపద తదితర సహజ వనరుల ద్వారా అలాగే పారిశ్రామిక ప్రక్రియలు, మోటారు ఎగ్జాస్ట్ వంటి మానవ నిర్మిత (మానవ జన్య) మూలాల నుంచి విడుదల అవుతాయి. గాలి నాణ్యత సూచీ ఏకంగా 500 మార్క్‌ను దాటినట్లు వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. వాయు కాలుష్యానికి తోడు రాజధాని నగరాన్ని దట్టమైన పొగమంచు కమ్మేయడంతో పరిస్థితి అధ్వానస్థాయికి చేరింది. వాయు కాలుష్యం కారణంగా ప్రజలు తీవ్ర అనారోగ్య పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రాజధానిలో గాలి కాలుష్యంపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ స్పందించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఢిల్లీని రాజధాని నగరంగా కొనసాగించాలా..? అంటూ ప్రశ్నించారు.దిల్లీ ప్రపంచంలోని అత్యంత కాలుష్య నగరంగా నిలిచిందని థరూర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక్కడ ప్రమాదకర కాలుష్య కారకాలు నాలుగు రెట్లు పెరిగినట్లు చెప్పారు. అత్యంత కాలుష్య నగరాల్లో రెండో స్థానంలో ఉన్న బంగ్లాదేశ్ రాజధాని ఢాకాతో పోలిస్తే.. ఢిల్లీలో ప్రమాదకర స్థాయి ఐదు రెట్లు అధికంగా ఉందన్నారు. రాజధానిలో గత కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా.. కేంద్రం మాత్రం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. నవంబర్ నుంచి జనవరి వరకూ ఈ నగరం నివాసానికి అనుకూలంగా ఉండడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మిగతా కాలంలోనూ ఇక్కడ జీవనం సాగించడం అంతంతమాత్రమేనన్నారు. ఇలాంటి పరిణామాల మధ్య ఢిల్లీని దేశ రాజధానిగా కొనసాగించాలా..? అంటూ శశిథరూర్ ప్రశ్నించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. 2022లో, ఇండోనేషియా తన రాజధానిని తక్కువ గాలి నాణ్యతకు ప్రసిద్ధి చెందిన జకార్తా నుండి నుసాంటారాకు మార్చడానికి చట్టాన్ని ఆమోదించింది. పర్యావరణ సమస్యలు, వాతావరణ సమస్యల కలయికతో ఈ నిర్ణయం తీసుకున్నారు. జకార్తా నుండి సుమారు 1,000 కి.మీ దూరంలో ఉన్న నుసంతారా, ప్రస్తుతం నిర్మాణంలో ఉంది, పూర్తి పరివర్తన 2045 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నారు.

## ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ని సన్మానించిన మంత్రులు, ఎమ్మెల్యేలు.....





విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:-నవంబర్ 30 శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి దేవస్థానం నందు తెలుగుదేశంపార్టీ నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు, టిటిడి మెంబర్ మల్లెల రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన "కార్తికమాస వనభోజన మహోత్సవంలో" ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ని మరియు నంద్యాల జిల్లాలో నామినేటెడ్ పదవులు వచ్చిన వారికి మంత్రులు, ఎమ్మెల్యే లు, టిడిపి నాయకులు శాలువా,పూల బుకే తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు బి.సి.జనార్దన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్.ఎండి.ఫారుక్ , పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, మాండ్రా శివానంద రెడ్డి, గౌరు వెంకటరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తోపాటు నంద్యాల జిల్లా లోని టిడిపి నాయకులు, పెద్ద ఎత్తున మహిళలు హాజరయ్యారు.

## ప్రశాంత వాతావరణం లో సాగు నీటి ఎన్నికలు నిర్వహించండి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా---



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 30-జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సాగునీటి సంఘాల ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల నిర్వహణపై నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల నిర్వహణకు పటిష్ట ప్రణాళిక రూపొందించుకొని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. డిసెంబర్ 5 తేదీన సాగునీటి సంఘాల ఎన్నికలకు ప్రకటన వెలువడుతుందన్నారు. డిసెంబర్ 8వ తేదీ నాడు ఎన్నికల ప్రక్రియ వుంటుందన్నారు. కేసి కాల్వ కింద 52, ఎస్సార్బీసీ కింద 50, తెలుగు గంగ కింద 47, శివ భాష్యం ప్రాజెక్ట్ కింద 7, మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల కింద 104, మైలవరం కింద ఒకటి వెరసి మొత్తం 261 నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. 11వ తేదీన డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 14వ తేదీన ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఎంఈవోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఒక రోజు ముందుగానే పింఛన్లు---మంత్రి ఎన్ఎండి ఫరూక్



- విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 30- ఇది ప్రజల సంక్షేమ ప్రభుత్వమని రాష్ట్ర అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలను సగర్వంగా నిర్వహిస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి మాసం నుంచే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను పెంచి ప్రతినెలా ఒకటో తేదీన పంపిణీ చేస్తున్నామని అన్నారు. డిసెంబర్ 1 ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే ప్రభుత్వం నవంబర్ 30 నే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు . అందులో భాగంగా శనివారం నంద్యాల నియోజకవర్గం లోని 29 వ వార్డు టిడిపి ఇంచార్జ్ మంజుల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో షాదిక్ నగర నందు మంత్రి ఫరూక్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ ఎమ్ డి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 5 మాసాల్లోనే రాష్ట్రంలో అభివృద్ధి ,సంక్షేమం రెండు కళ్లులా అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి , కౌన్సిలర్ శ్రీదేవి , వాకా శివశంకర్ యాదవ్ , గుద్దేటి వెంకటేశ్వర్లు , జెపి , బ్యాంక్ తిమ్మయ్య , చాబోలు ఇలియాజ్ , బద్రిశెట్టి రవికుమార్ , నాగరత్నమ్మ , సాయిరాం , జ్యోతి రాయల్ , వేద సాయి , సంపంగి జయకృష్ణ , మంజుల సుధాకర్ , నరేష్ మరియు సచివాలయ సిబ్బంది , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## డోన్ లో ఘనంగా జరిగిన మాదిగల కార్తీక వనబోజన కార్యక్రమం..

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-నవంబర్ 30 శనివారం మాదిగల ఆత్మీయ వన భోజనం కార్యక్రమం డోన్ పట్టణములో ఉడుములపాడు సమీపములో ఉన్న శ్రీ దత్తత్రేయ స్వామి గుడిలో అంగరంగ వైభావంగా జరిగింది. దాదాపుగా డోన్ మండలములో 1500, మంది మాదిగ లు సంతోషంగా కలసి వనభోజనాల కార్యక్రమములో పాల్గొనడం జరిగింది. మాదిగల అందరూ ఐకమత్యంతో ఉండాలని, ప్రతి ఒక్కరూ తమ యొక్క పిల్లలను మంచి చదువులు చదివించి ఉన్నత స్థానంలో ఉంచాలని భక్తులు మాట్లాడడం జరిగింది.ముందుగా పట్టణములో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీతో కొత్త బస్టాండ్ వరకు నిర్వహించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రగుడి కృష్ణ మాదిగ వైసీపీ నాయకులు ఏం శ్రీరాములు ,తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు మాదిగ, వ్యాపారవేత్త వలసల బాలుడు,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఉంగరాన్ని గుండ్ల మాజీ సర్పంచ్ రాముడు మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భూమా నాగన్న మాదిగ, కాంగ్రెస్ పార్టీ డోన్ నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి మాదిగ, ఆవుల దొడ్డి సర్పంచ్ మద్దిలేటి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి కేశవయ్య మాదిగ, ఎర్రగుంట్ల సర్పంచ్ పెద్ద గిడ్డయ్య మాదిగ,చింతల పేట సర్పంచ్ సూరి,బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తకోట విజయభాస్కర్ మాదిగ ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శివన్న మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు ఎద్దు పెంట పెద్దయ్య మాదిగ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గౌండ రామాంజనేయులు మాదిగ , ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు సొప్పాకుల చిన్న రాయుడు మాదిగ, న్యాయ వాదులు రవి ప్రకాష్,గుండాల శ్యాం సుందర్ బాలమద్దయ్య, జీవన్, మనోహర్,ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు తూర్పునాట్ జయరాం ,బండి పుల్లన్న, చంద్ర శేఖర్, ఆర్ సి మద్దిలేటీ, గుండాల కిరణ్ కుమార్,జైపాల్,ఆరోగ్య శ్రీ జి నాగరాజు,ఎస్సి, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబెర్ రమేష్ మరియు కటార్ కొండ మాధవ్ కృష్ణ మాదిగ, చిన్న కాంత్, పాతపేటరాజ,కన్నప్పకుంట రాముడు, ఆర్. నాగేశ్వరావు, కొచ్చేరువు పెద్ద రామచంద్రుడు, చిన్న రామచంద్ర,రామదాసు, పి. సాలప్ప,శ్రీ రాములు,ఊటకొండ మనోహర్ రాజు,తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో ఒకే రోజు 95.49 శాతం పెన్షన్లు పంపిణీ--

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా---



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 30-రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని సాయంత్రం 6 గంటల సమయానికి 95.49 శాతం పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రం సమీపంలో మంచానికే పరిమితమైన బాలుడు హేమంత్, మరొక పెన్షన్ లబ్ధిదారులైన గాజుల లక్ష్మీదేవికి పింఛన్ మొత్తాలను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అందచేశారు. డిసెంబర్ ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే అన్ని మండలాలలో సాయంత్రం 6 గంటల సమయానికి 2,06,836 మందికి 87.49 కోట్ల పెన్షన్ల మొత్తాన్ని పంపిణీ చేసి 95.49 శాతం పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## పంట సాగు పై అవగాహన అవసరం-



రైతులు తాము సాగు చేసే పంటలను ఆశించే తెగుళ్లు చీడ పీడలు, పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కలిగుండాలని జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ సూచించారు. శనివారం నంద్యాల మండలం ఊడుమాల్పురం గ్రామంలో వరిలో పంట కోత ప్రయోగం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అధికారి వై. వి. మురళీ కృష్ణ పాల్గొన్నారు. ఈ పంట ప్రయోగం లో 5x5 మీటర్ల భాగంలో పంట కోత ప్రయోగంలో 17.350 కేజీ లు దిగుబది రావడం జరిగిందన్నారు. దీని ప్రకారం ఎకరానికి 28.1 క్వింటల దిగుబడి రావడం జరుగుతుందని తెలియచేశారు. వీటి దిగుబడి ఆధారంగా గ్రామంలో క్రాప్ ఇన్సూరెన్సు వర్తింపచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి మనోహర్. గ్రామ వ్యవసాయ సహాయకురాలు సంధ్య. పాల్గొన్నారు.

## డ్రైవర్ నిర్లక్ష్యం నిండు ప్రాణం గాలిలో



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 30-- డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ఓ నిండు ప్రాణం గాలిలో కలిసి పోయింది. శనివారం కోవెలకుంట్ల ఆర్టీసీ బస్టాండ్ లో అద్దె బస్సు రిపేరు రావడం తో ప్రైవేటు మెకానికల్ రమణారావు బస్సుకింద రిపేరి చేస్తుండగా డ్రైవర్ చూసుకోకుండా బస్సును ముందుకు తరలించడంతో బస్సు చక్రాలు మెకానికల్ తలపై నుంచి వెళ్లాయి రమణారావు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## కామేశ్వరి అమ్మవారికి స్వర్ణ కంఠాభరణము

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 30- మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ కామేశ్వరీ అమ్మవారికి మహానంది దేవస్థానం వేదపండితులు నాగేశ్వరశర్మ, శ్యామల దంపతులు,శాంతారాం భట్ తారాభట్ దంపతులు శ్రీశైలం దేవస్థానం వేదపండితులు చెండూరి జ్యోతి స్వరూప్, భావనా కృష్ణ చైతన్య దంపతులు శ్రీ కామేశ్వరీ అమ్మవారికి 41 గ్రాముల స్వర్ణ కంఠాభరణమును శనివారం ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ శ్రీనివాసరెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు వేదపండితులు తదితరులు ఉన్నారు .



# పక్కదారి పడుతున్న సచివాలయ సేవలు

నెల్లూరు, నవంబర్ 30, ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని ప్రకటించి నెలలు గడుస్తున్నా ఆ దిశగా చర్యలు మాత్రం కొరవడ్డాయి. రాష్ట్ర వ్యాప్తంగా 15వేల గ్రామ, వార్డు సచివాలయాలను ఐదేళ్ల క్రితం వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సచివాలయాల్లో దాదాపు లక్షా 30వేల మందికి పైగా శాశ్వత ఉద్యోగులు ఉన్నారు.వైసీపీ ప్రభుత్వంలో దాదాపు 23 రకాల ప్రత్యక్ష నగదు బదిలీ పథకాలను అందించడంలో సచివాలయాలు కీలకం వ్యవహరించాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పాత పథకాలు నిలిచిపోయాయి. దీంతో సచివాలయ సిబ్బందిని ఇతర ప్రభుత్వ శాఖలు తమ పనులకు వాడుకుంటున్నారు. అవి లేని చోట ఉద్యోగులు కార్యాలయాలకు వచ్చి వెళుతున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పౌర సేవల్ని ప్రజల వద్దకు చేర్చే క్రమంలో గ్రామ వార్డు సచివాలయాలను ఏర్పాటు చేశారు. ప్రతి 2-3వేల జనాభాకు ఓ సచివాలయాన్ని ఏర్పాటు చేసి అందులో 8-10మంది సిబ్బందిని నియమించారు. ఇలా ఏర్పాటు చేసిన సచివాలయాల పరిధిలో ప్రతి ఇంటిని అయా సచివాలయాలకు అనుసంధానించారు. ప్రతి యాభై ఇళ్లకు ఓ వాలంటీర్‌ను నియమించి వారి ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే వారు.ఊరురా సచివాలయాలను ఏర్పాటు చేసినా ఆ సచివాలయం పరిధిలో ప్రజలు తప్ప ఇతరులకు అవి పనికొచ్చేవి కాదు. రాష్ట్ర వ్యాప్తంగా 15వేలకు పైగా ప్రభుత్వ కార్యాలయాలను ఇంటర్నెట్‌తో అనుసంధానించినా ఒక సచివాలయానికి సంబంధించిన వారికి మరో సచివాలయం పరిధిలో సేవలు అందని పరిస్థితి ఉండేది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రానిక్ సర్వీసెస్ డెలివరీ విభాగం ద్వారా మెరుగైన పౌర సేవలు అందించిన చరిత్ర ఏపీకి ఉంది. సచివాలయాల ఏర్పాటుతో గతంలో ఏర్పాటైన మీసేవలను రద్దు చేయాలని ప్రభుత్వం భావించింది.హైకోర్టు జోక్యంతో వాటిని కొనసాగిస్తున్నారు. మరోవైపు సచివాలయాల్లో అందాల్సిన పౌర సేవలు సక్రమంగా అందకపోవడం, ప్రచారం తప్ప డిజిటల్ సేవలు ప్రజలకు అందించే పరిస్థితులు లేకపోవడంతో ప్రజలు తిరిగి మీసేవల చుట్టూ తిరగాల్సి వస్తోంది.సచివాలయాల్లో పనిచేసే సిబ్బందిపై అన్ని ప్రభుత్వ శాఖలు పెత్తనం చేయడం మరో కోణం. నేరుగా పౌర సేవలు అందించే అధికారం సచివాలయాలకు కల్పించలేదు. సంబంధిత విభాగం ద్వారా సచివాలయ సిబ్బంది ద్వారా దరఖాస్తులను పంపడానికి మాత్రమే పరిమితం అయ్యాయి.ఉదాహరణకు పదేళ్ల క్రితం వరకు విజయవాడ అర్బన్ మొత్తం ఒకే మండలంగా ఉండేది. ఒక ఎమ్మార్వోతో పాటు మరో 60మంది సిబ్బంది ఉండేవారు. అప్పట్లో మీ సేవల్లో పౌర సేవల కోసం దరఖాస్తు చేసుకుంటే గరిష్టంగా మూడు రోజుల్లో వాటికి పరిష్కారం లభించేంది. క్యాస్ట్, ఇన్‌కమ్, రెసిడెన్స్ తో పాటు రెవిన్యూ కార్యాలయాలు జారీ చేసే అన్ని రకాల సర్టిఫికెట్లను గరిష్టంగా వారం లోపు పరిష్కరించేవారు. ఉమ్మడి ఏపీలో డిజిటల్ పౌర సేవల్ని చంద్రబాబు ప్రవేశపెట్టినపుడు ఏ సర్టిఫికెట్ ఎన్ని రోజుల్లో జారీ చేయాలనే సిటిజన్ ఛార్టర్ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించేవారు. గడువులోగా సేవలు అందకపోతే ఫిర్యాదు చేసే వ్యవస్థలు ఉండేవి.ప్రస్తుతం విజయవాడ నగరం నాలుగు మండలాలుగా మారింది. నగరంలో నలుగురు ఎమ్మార్వోలు పనిచేస్తున్నారు. 286 సచివాలయాల్లో 286మంది విఆర్వో స?థాయి సిబ్బంది పనిచేస్తున్నా పౌరసేవలు సక్రమంగా అందడం లేదు. సచివాలయాల్లో దరఖాస్తు చేస్తే ఎప్పటి సర్టిఫికెట్లు అందుతాయో తెలియని పరిస్థితి. ప్రభుత్వ ఉద్యోగులకు సహజంగా అలవడే అవలక్షణాలను కొందరు సచివాలయ సిబ్బంది వేగంగా అలవర్చుకున్నారు. కార్యాలయాల్లో ఉండకపోవడం సేవల్ని సక్రమంగా అందించకపోవడం వంటి సమస్యలు రాష్ట్రమంతటా ఉన్నాయి. దీనికి తోడు ఇతర శాఖలు అప్పగించిన పని ఒత్తిడి తమపై ఉంటోందనే ఉద్యోగుల వాదన ఉంది.డిజిటల్ పౌర సేవల విషయంలో ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కూడా స్పష్టంగా కనిపిస్తోంది. రెవిన్యూ ద్వారా అందించే పలు రకాల సేవల్ని నేరుగా అందిస్తున్నట్టు అయా శాఖలు చెబుతున్నా క్షేత్ర స్థాయిలో మాత్రం ఇబ్బందులు తప్పడం లేదు. సచివాలయాల్లో మ్యూటేషన్ వంటి సేవలు అందించాల్సి ఉన్నా ఆ పనిచేయడం లేదు. ఈసీలు, సర్టిఫైడ్ కాపీల వంటి వాటిని ఆన్‌లైన్‌లో జారీ చేయడంలో సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి.ఆన్‌లైన్‌లో జారీ చేసే సర్టిఫికెట్లను న్యాయస్థానాలు తిరస్కరిస్తున్నాయి. స్వయంగా దరఖాస్తు చేసి ప్రింట్ తీసుకుంటే తెల్లకాగితంపై వచ్చే సర్టిఫికెట్లను ఈసీలు, సీసీలను కోర్టులు అనుమతించడం లేదని న్యాయవాదులు చెబుతున్నారు.సచివాలయ ఉద్యోగులకు విధి నిర్వహణలో స్వతంత్ర గుర్తింపు లేకపోవడంతో వారిలో జవాబుదారీతనం కూడా లోపించింది. దీనికి తోడు వివిధ ప్రభుత్వ శాఖలు క్షేత్ర స్థాయి పనులకు సచివాలయ ఉద్యోగులను వాడుకుంటున్నాయి. ఎవరికి వారు తాము అప్పగించిన పని మొదట పూర్తి చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కుటుంబాల సర్వే, జియో ట్యాగింగ్ పూర్తి చేసే బాధ్యత అప్పగించింది. అది ఇంకా కొలిక్కి రాలేదు. కొన్ని చోట్ల బయో మెట్రిక్, ఐరిస్ యంత్రాలు పనిచేయక పోవడం, మరికొన్ని చోట ఇతర పని ఒత్తిళ్లతో జియో ట్యాగింగ్, ఇంటింటి సర్వేను అటకెక్కించారు. సచివాలయాల నిర్వహణపై ఏటా వేల కోట్ల రుపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఊరురా ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు ఆలోచన బాగున్నా వాటి ద్వారా అందుతున్న సేవలు ఏ మేరకు ప్రజలకు చేరుతున్నాయనేది కూడా ముఖ్యమే. ఏ ప్రభుత్వ శాఖకు సంబంధించిన పౌర సేవల్ని సచివాలయాలు నేరుగా అందించే పరిస్థితి లేదు. పట్టణాల్లో కనీసం డ్రైనేజీ కనెక్షన్లు, పారిశుధ్య నిర్వహణ, ఇంటి పన్ను వసూళ్లు, విద్యుత్ కనెక్షన్లు వంటి సేవల్ని కూడా సచివాలయాలు నేరుగా అందించే పరిస్థితి లేదు. 'ఏపీలో సచివాలయ వ్యవస్థ వైఫల్యాలపై జాతీయ స్థాయి పబ్లిక్ పాలసీ కోర్సుల్లో పాఠ్యాంశాలుగా చెప్పే పరిస్థితి నెలకొంది.

# కొడాలి, వల్లభనేనిలకు సినిమాలేనా...



విజయవాడ, నవంబర్ 30 ,వైసీపీ హయాంలో మాజీ మంత్రి కొడాలి నాని , మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అంతకంటే దారుణంగా బూతులతో చెలరేగిపోయారు. అయితే వారిపై ఎన్ని కేసులు నమోదవుతున్నా చర్యలు తీసుకోవడం లేదు. కూటమి ప్రభుత్వ ఏర్పాడ్డాక గత అయిదేళ్లలో ఇష్టానుసారం సోషల్ మీడియాలో చెలరేగిపోయిన వైసీపీ మద్దతుదారుల భరతం పడుతున్నారు పోలీసులు. వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు బూతు మంత్రులకు బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచారు గుడివాడ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొడాలి నాని. ఆయనతో పాటు అప్పటి గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ సైతం అదే రేంజ్లో చెలరేగిపోయారు. టీడీపీ టికెట్‌తో రెండు సార్లు గన్నవరం ఎమ్మెల్యేగా గెలిచి.. రెండో సారి గెలిచినప్పుడు కొడాలి నాని వెంట వెళ్లి జగన్ సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్న వంశీ.. అప్పటి వైసీపీ నేతలకంటే ఎక్కువగా బూతు పురాణం వినిపించారు.అటు గుడివాడ, ఇటు గన్నవరాల్లో కొడాలి నాని, వల్లభనేని వంశీలపై కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పలు కేసులు నమోదవుతున్నాయి. టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేష్‌లతో పాటు జనసేనాని పవన్‌కళ్యాణ్‌లను వ్యక్తిగతంగా, కుటుంబపరంగా దూషించినందుకు గాను వరుసగా కేసులు పెడుతున్నారు. దానికి తోడు వారు చేసిన అక్రమాలు, దౌర్జన్యాలపై పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. అయితే వారిపై మాత్రం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదుఆ ఇద్దరినీ పర్మనెంటుగా బుక్ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్న అభిప్రాయం వ్యక్తమతుంది. వారి అక్రమ వ్యవహారాలపై పక్కాగా ఆరా తీసి, పకడ్బందీ సాక్ష్యాలతో చర్యలు చేపట్టడానికి కసరత్తు జరుగుతున్నట్లు చెప్తున్నారు. ఆ క్రమంలో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఉచ్చు బిగుస్తున్నట్లు తెలుస్తోంది. గన్నవరం నియోజకవర్గంలో అక్రమ మైనింగ్ జరిగినట్లు విజిలెన్స్ గుర్తించింది. అక్రమ తవ్వకాలపై మాజీ ఎమ్మెల్యే వంశీతో పాటు అతని ప్రధాన అనుచరులపై కూడా విజిలెన్స్ కేసులు నమోదు అయ్యే అవకాశాలు కనిపిస్తుండడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.వంశీ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గన్నవరం నియోజకవర్గంలో మైనింగ్ కోసం తన వద్ద పని చేసే డ్రైవర్లతో పాటు కూలీల పేరుతో.. తవ్వకాలకు దరఖాస్తులు పెట్టి ఇష్టానుసారంగా ఐదేళ్ల పాటు తవ్వకాలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. కొండలు, గుట్టలు, బంజర భూములు, పోలవరం కట్టలను సైతం తవ్వినట్లు విమర్శలు ఉన్నాయి.వల్లభనేని వంశీపై ఆరోపణలను ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సైతం ప్రస్తావించారు. దాంతో అక్రమ మైనింగ్‌పై విజిలెన్స్ అధికారులు దూకుడు పెంచినట్లు సమాచారం. ఈ క్రమంలోనే రైతులు, దినసరి కూలీలు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా వంశీని ప్రధాన సూత్రధారుడిగా గుర్తించినట్లు తెలుస్తోంది. సీనరేజి చెల్లించకుండా తవ్విన మట్టి విలువ సుమారు 100 కోట్లు ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. అక్రమ తవ్వకాలపై మాజీ ఎమ్మెల్యే వంశీతో పాటు అతని ప్రధాన అనుచరులపై కూడా విజిలెన్స్ కేసులు నమోదు చేయనున్నట్టు తెలుస్తుంది. ఈఃత్వరలో వంశీని అరెస్ట్ చేసే అవకాశం ఉందని అంటున్నారు.ఇక కొడాలి నాని అరాచకాలపై ఆరోపణలకు కొదవేలేదు. అప్పట్లో ఆయన కేసినో నిర్వహించారని, ప్రత్యర్థులపై క్యాడర్ తో దాడులు చేయించారని ఆరోపణలు వచ్చనా అధికారంలో ఉండటంతో పోలీసులు పట్టించుకోలేదు. కానీ ఇప్పుడు అవే కేసుల్ని పోలీసులు వెలికితీస్తున్నారంట. గుడివాడలో టీడీపీ నేతలు, పార్టీ ఆఫీస్ లపై గతంలో వైసీపీ నేతలు చేసిన దాడుల కేసులు పోలీసులు తిరగదోడుతున్నారంట.అప్పట్లో టీడీపీ ఆఫీస్ లో ఉన్న రావి, ఇతరనేతలపై కత్తులు, కర్రలు, ఇనుపరాడ్లు, పెట్రోల్ ప్యాకెట్లతో దాడులకు పాల్పడ్డారు .ఆ దాడులకు సంబంధించి పోలీసులు వీడియో ఫుటేజ్ సేకరించారంట. ఈ దాడుల్లో పాల్గొన్న కొడాలి నాని అనుచరులు, ఇతర వైసీపీ నేతలపై ప్రస్తుతం కేసులు నమోదవుతున్నాయి. మరోవైపు గతంలో కే కన్వెన్షన్ క్యాసినో వ్యవహారంపై టీడీపీ నిజనిర్ధారణ కమిటీ వేసింది. అప్పట్లో గుడివాడ వచ్చిన నిజ నిర్ధారణ కమిటీపైనా వైసీపీ నేతలు దాడులకు పాల్లడ్డారు. కార్లు, ఫర్నిచర్ ధ్వంసం చేసిన ఘటనల్లో అప్పటి పోలీసులు చర్యలు తీసుకోలేదు. అప్పటి కేసుల్ని వెలికితీసి ఇందులో కొడాలి నాని పాత్రను నిరూపిం చేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారంట.కూటమి ప్రభుత్వం కొలువు దీరడంతో.. అప్పుడు వారికి కొమ్ము కాసిన పోలీసులే ఇప్పుడు చుక్కలు చూపిస్తున్నారనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే గతంలో టీడీపీపైనా, ఆ పార్టీ అధినేత, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబుపైనా, ఆయన కుటుంబసభ్యుల పైనా పలుమార్లు వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కొడాలి నాని, వల్లభనేని వంశీలకి ఉచ్చు బిగిస్తున్నారని అంటున్నారు. చంద్రబాబు కుటుంబంపై వ్యాఖ్యల అంశాన్ని ఫోకస్ చేయకుండా? నాని, వంశీ పాల్పడిన ఇతర కార్యకలాపాలపై నమోదైన కేసుల్లో వారిని జైలుకు పంపించే ప్రయత్నాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. వారిలానే సీఎంపై నోరు పారేసుకున్న పెడన మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జోగి రమేశ్ విషయంలో వ్యవహరిస్తున్నట్లుగానే కొడాలి నాని విషయంలోనూ ముందుకెళ్లనున్నట్లు తెలుస్తోంది. గతంలో చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలకలిసి బాబు ఇంటిపైకి జోగి రమేశ్ దూసుకెళ్లి దాడి చేయడం తెలిసిందే. అయితే ఈ అంశాన్ని ప్రస్తావించకుండా.. అగ్రిగోల్డ్ భూములను జోగి రమేశ్ కుటుంబ సభ్యులు అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారన్న కేసుపై ఆయన కుమారుడు జోగి రాజీవ్ ను పోలీసులు అరెస్టు చేశారు. ఆ క్రమంలోనే కొడాలి నాని, వల్లభనేని వంశీల చుట్టు ఉచ్చు బిగుసుకుంటున్నట్లు చెప్తున్నారు.

# రేషన్ బియ్యం దందాపై పవన్ ఆగ్రహం

విజయవాడ, నవంబర్ 30,ఏపీలో రేషన్ బియ్యం దందాపై పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల బియ్యం విదేశాలకు తరలిపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాకినాడ పోర్టు నుంచి సౌత్ ఆఫ్రికా కు 640 టన్నుల బియ్యంతో వెళ్తున్న షిప్ పట్టుబడిన సంగతి తెలిసిందే. కాకినాడ జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పీ ఆ షిప్ ను అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఈరోజు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి నాదెండ్ల మనోహర్ పట్టుబడిన షిప్ తో పాటు బియ్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు బాధ్యత లేదా?అని ప్రశ్నించారు.వైసిపి ప్రభుత్వ హయాంలో భారీగా కాకినాడ పోర్టు నుంచి బియ్యం తరలిపోవడంపై పవన్ విమర్శలు వ్యక్తం చేశారు. అయితే ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చినా.. ఇంకా బియ్యం తరలిపోతుండడంపై ఆవేదన వ్యక్తం చేశారు పవన్‌అప్పట్లో వైసీపీ ఎమ్మెల్యే ఒకరు కీలకంగా వ్యవహరించారు ఈ దందాలో. ఆయనపై పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. పవన్ సైతం ఆయన పేరును ప్రస్తావిస్తూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు కూడా. అయితే అదే కాకినాడ పోర్టు నుంచి ఇప్పుడు కూడా రేషన్ బియ్యం తరలిపోతుండడం పై సీరియస్ గా ఉన్నారు పవన్. ఇంత జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు ఏం చేస్తున్నట్టు అని ప్రశ్నించారు.రేషన్ బియ్యం మాఫియా కు కాకినాడ పోర్టు హబ్ గా మారిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. బియ్యం మాఫియా వెనుక ఎంతటి వారున్నా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు పవన్.మరోవైపు పవన్ ఆదేశాలతో అధికారులు ఉరుకులు, పరుగులు పెట్టారు. కొద్ది రోజుల కిందట పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పోర్టు ప్రాంతాన్ని పరిశీలించారు. బియ్యం తరలింపు విషయంలో సీరియస్ ఆదేశాలు జారీ చేశారు. కానీ అక్కడ బియ్యం తరలింపు ప్రక్రియ మాత్రం ఆగలేదు. ఇంకా పెరుగుతుండడం పై స్వయంగా డిప్యూటీ సీఎం పవన్ రంగంలోకి దిగారు. నేరుగా సౌత్ ఆఫ్రికాకు బియ్యంతో వెళ్తున్న షిప్ ను పరిశీలించారు. అక్కడికక్కడే సీరియస్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో అధికార యంత్రాంగంలో ఒక రకమైన చలనం ప్రారంభం అయ్యింది. మరోవైపు రాష్ట్రస్థాయిలో బియ్యం మాఫియా విషయంలో ప్రభుత్వం కీలక ఆదేశాలు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది.ఆఫ్రికాకు రేషన్ బియ్యంవైసిపి హయాంలో కాకినాడ పోర్టు ద్వారా భారీగా బియ్యం తరలిపోతున్నాయని అప్పట్లో కూటమి నేతలు ఆరోపించారు. దీని వెనుక వైసీపీ నేతలు ఉన్నారన్నది అప్పట్లో కూటమి నేతల నుంచి వినిపించిన మాట.అయితే ఇప్పటికీ రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడడం లేదు. గతంలో కాకినాడ పోర్టులో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వరుస తనిఖీలు కూడా చేశారు. అయినా సరే ఎటువంటి మార్పు రాలేదు. తాజాగా కాకినాడ పోర్టు నుంచి రేషన్ బియ్యంతో వెళ్తున్న ఓ సౌతాఫ్రికా షిప్ ను కాకినాడ జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పీ పట్టుకున్నారు. షిప్ లో దాదాపు 640 టన్నుల అక్రమ రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ షిప్ పరిశీలించేందుకు డిప్యూటీ సీఎం పవన్ తో పాటు మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్ళనున్నారు. సౌత్ ఆఫ్రికా షిప్ తో పాటు లాంచీలో వేలాది టన్నుల బియ్యం ఉన్నట్లు అధికారులు గుర్తించారు.దీంతో దానిని కూడా పవన్,మనోహర్ లు కలిసి పరిశీలించనున్నారు. ప్రభుత్వం ఎన్ని రకాల కట్టడి చర్యలు చేపట్టినా రేషన్ బియ్యాన్ని ఆఫ్రికన్ దేశాలకు బియ్యం మాఫియా తరలిస్తూనే ఉంది. ముఖ్యంగా కాకినాడ కేంద్రంగా ఈ దందా నడుస్తూనే ఉంది.ఈ బియ్యం తరలింపు వెనుక లవన్ ఇంటర్నేషనల్ ఎక్స్పోర్ట్ సంస్థను గుర్తించారు. పవన్ స్వయంగా రంగంలోకి దిగుతుండడం సంచలనం అవుతోంది.

# సంగం డెయిరీ పదవే అడ్డంకా...

గుంటూరు, నవంబర్ 30,పొన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే, టీడీపీలో సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్రకు పదవీ యోగం లేనట్లే కనిపిస్తుంది. ఎందరికలో పదవులు లభిస్తున్నా నరేంద్రకు మాత్రం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా పదవులు మాత్రం దక్కడం లేదు. నరేంద్ర కు మంత్రి పదవి రావాల్సినంత సీనియారిటీ ఉంది. ఆయన సామాజికవర్గంగా కూడా బలమైన నేత. ఆయన ఇప్పటికి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2024లో పొన్నూరు నియోజకవర్గం నుంచి గెలిచిన ధూళిపాళ్ల నరేంద్ర ఇక వెనుదిరిగి చూడలేదు. 1999, 2004, 2009, 2014 ఎన్నికల్లో వరసగా విజయం సాధించారు. ఒక్క 2019 ఎన్నికల్లో మాత్రమే కిలారు రోశయ్య చేతిలో ఓటమి పాలయ్యారు. మరోసారి 2024 ఎన్నికల్లో టీడీపీ నుంచి గెలిచారు. 1994 లో తన తండ్రి ధూళిపాళ్ల వీరయ్య మరణంతో తెలుగుదేశం పార్టీలోకి అడుగుపెట్టిన ధూళిపాళ్ల నరేంద్ర ఇక వెనుదిరిగి చూడలేదు. పక్క చూపులు చూడలేదు. ఆయనకు వివాద రహితుడిగా పేరుంది. అదే సమయంలో అవినీతి మచ్చ కూడా ఇంత వరకూ అంటలేదు. అయితే అదేందో కానీ నరేంద్ర విజయం సాధించినా, టీడీపీ అధికారంలోకి వచ్చినా ఆయనకు మంత్రి పదవి మాత్రం దక్కలేదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా టీడీపీ తరుపున పోరాటం చేసిన వాళ్లలో నరంద్ర ఒకరు.ఆరోసారి గెలిచి ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే సీనియర్ నేతగా ధూళిపాళ్ల నరేంద్ర ఉన్నారు. 2024 కూటమి గెలిచిన తర్వాత ఆయనకు టీడీపీ కోటాలో మంత్రి పదవి వస్తుందని భావించారు. కానీ అదే సామాజికవర్గానికి చెందిన జనసేన నేత నాదెండ్ల మనోహర్ కు మంత్రి పదవి దక్కడంతో సామాజికవర్గం కోటాలో ధూళిపాళ్లనరేంద్ర పేరును పక్కన పెట్టినట్లే కనిపిస్తుంది. గత ప్రభుత్వ హయాంలో నరేంద్ర ఎన్నో ఇబ్బందులు పడ్డారు. చివరకు అరెస్టయి జైలుకు కూడా వెళ్లి వచ్చారు. అయినా నరేంద్ర కు మాత్రం ఎటువంటి పదవులు దక్కకపోవడం ఆయన వర్గంలో చర్చనీయాంశమైంది. అయితే నరేంద్ర సంగం డెయిరీ ఛైర్మన్ గా కొనసాగుతున్నారు. ఆ పదవి ఉన్నందున మరో పదవి ఇవ్వడానికి టీడీపీ అధినాయకత్వం మొగ్గు చూపడం లేదన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అయితే నరేంద్ర పార్టీని నమ్ముకున్న విధానం, గెలిచిన తీరును చూసైనా మంత్రి పదవి కాకపోయినా కేబినెట్ ర్యాంకు ఉన్న మరో పదవిని ఇస్తే బాగుండేదన్నఅభిప్రాయం పార్టీలో వ్యక్తమవుతుంది. అయితే నరేంద్ర ముక్కుసూటి మనస్తత్వం ఆయనను పదవులకు దూరం చేస్తుందన్న వాదన కూడా లేకపోలేదు. మొత్తం మీద ఆరోసారి ఎమ్మెల్యేగా గెలిచినా కూడా నరేంద్రకు పదవి దక్కకపోవడం పై ఆయన అనుచరులు పెదవి విరుస్తున్నారు పార్టీ అధినాయకత్వం మాత్రం సంగం డెయిరీ ఛైర్మన్ పదవికి రాజీనా?మా చేస్తే పదవి ఇస్తామన్న ప్రతిపాదన పెట్టినా అందుకు నరేంద్ర తిరస్కరించినట్లు తెలిసింది.

# పోస్టాఫీసులకు పరుగో... పరుగు..

తిరుపతి, నవంబర్ 30, సాధారణంగా పోస్టాఫీస్ లకు ఆదరణ తగ్గింది. ఒక్క హెడ్ పోస్టాఫీసులు తప్ప.. మిగతా వాటిలో పెద్దగా లావాదేవీలు కనిపించవు. జనాలు కూడా ఉండరు. అటువంటిది గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోస్టాఫీస్ లు జనాలతో కళకళలాడుతున్నాయి. రోజురోజుకీ జనం తాకిడి పెరుగుతోంది. చాలామంది కొత్త ఖాతాలు తెరిచేందుకు క్యూ కడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని ఈ వాతావరణానికి కారణం ప్రభుత్వం నుంచి వచ్చిన ఒక సంకేతమే. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అవుతోంది. ఇప్పుడిప్పుడే సంక్షేమ పథకాల అమలు ప్రారంభం అయ్యింది. పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలు అమలవుతున్నాయి. మిగతా పథకాలు సైతం వీలైనంత త్వరగా అమలు చేస్తామని కూటమి ప్రభుత్వం చెబుతోంది. ఇదే క్రమంలో బ్యాంకుల్లో ఖాతాలు లేని వారు, ఆధార్ లింకు కాని వారు పోస్ట్ ఆఫీస్ లో ఖాతాలు తెరవాలని ఓ సంకేతం వచ్చింది. దీంతో లక్షలాది మంది జనం పోస్ట్ ఆఫీస్ ల చుట్టూ తిరగడం ప్రారంభించారు. అయితే ఇప్పటికే పోస్ట్ ఆఫీసుల్లో ఖాతాలు ఉన్నవారు సైతం ఎగబడుతుండడం విశేషం.ఇదివరకు మాదిరిగా పోస్ట్ ఆఫీసులకు ఆదరణ తగ్గింది. ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా తగ్గాయి. ఇప్పుడంతా నెట్ బ్యాంకింగ్ విధానం అమల్లోకి వచ్చింది. దీంతో పోస్ట్ ఆఫీస్ లో వైపు చూడడం మానేశారు ప్రజలు. కానీ ఇప్పుడు కొత్తగా వచ్చిన ఈ ప్రచారంతో ఎక్కువమంది పోస్ట్ ఆఫీస్ వైపు పరుగులు తీస్తున్నారు. వాస్తవానికి బ్యాంకులో అకౌంట్ లేనివారు, ఉండి కూడా ఆధార్ తో లింకు కాని వారు మాత్రమే పోస్ట్ ఆఫీసుల్లో ఖాతా తెరవాల్సి ఉంటుంది. అలాగే పోస్ట్ ఆఫీసులో అకౌంట్ ఉన్నవారు వాటికి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ తో లింక్ కాకపోతే.. అటువంటివారు పోస్ట్ ఆఫీస్ కి వెళ్లి లింక్ చేసుకోవాలి. కానీ ఇవేం తెలియని చాలామంది ఎక్కడ సంక్షేమ పథకాలుకోల్పోతామని భావించి పోస్ట్ ఆఫీస్ వైపు పరుగులు తీస్తున్నారు.అయితే ఈ విషయంలో అవగాహన కల్పించాల్సిన సచివాలయ సిబ్బంది తమకు పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఆధార్ లింక్ కాని వారి వివరాలను సేకరించి పంపిస్తున్నారు. అయితే అసలు విషయం తెలియని చాలామంది అనవసరంగా పోస్ట్ ఆఫీస్ లకు వెళ్తున్నారు. ఆధార్ లింకు ఎందుకు? అలా ఎందుకు చేయాలి? చేయకపోతే వచ్చే ఇబ్బందులు ఏంటి? అనే అంశాలను గ్రామస్థాయిలో అవగాహన కల్పిస్తే పెద్ద ఇబ్బందులు ఉండవు. అయితే సచివాలయ సిబ్బంది ఆధార్ లింక్ కోసం పంపిస్తుండటంతో.. ప్రతి ఒక్కరూ పోస్ట్ ఆఫీస్ లకు వెళ్తున్నారు. దీంతో పోస్ట్ ఆఫీసులు రద్దీగా మారుతున్నాయి.

## తెలంగాణ సాదన కోసం తన ప్రాణాలను తృణపాయంగా అర్పించిన వ్యక్తి కానిస్టేబుల్ కిష్టన్న -నేడు ఆయన వర్ధంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

తెలంగాణ సాదన కోసం తన ప్రాణాలను తృణపాయంగా అర్పించిన వ్యక్తి కానిస్టేబుల్ కిష్టన్న. 2009 నవంబరు ఇరవై తొమ్మిదిన తెలంగాణ రాష్ట్ర సాధ న కోసం కేసీఆర్ ఆమరణ దీక్షకు కూర్చున్న సందర్భంలో ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసింది. దీంతో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడింది. మరుసటి రోజే అంటే 2009 నవంబర్ 30న రాత్రి పూట కామారెడ్డి పట్టణం నడుబొడ్డున కానిస్టేబుల్ కిష్టయ్య తుపాకీతో కాల్చుకుని చనిపోయాడు. భిక్కనూరు మండలం శివాయిపల్లికి చెందిన కిష్టయ్య కామారెడ్డిలో విధులు నిర్వహించేవాడు.తెలంగాణ అంటే పడిచచ్చేవాడు.తెలంగాణ రాష్ట్రంలోనే తమ బతుకులు మారుతాయని పేర్కొంటూ మరణ వాంగ్మూలం రాసుకుని మరీ బలిపీఠమెక్కాడు. ఆత్మబలిదానంతో ఉద్యమం ఉధృతమైంది. పాలకుల వెన్నులో చలి పుట్టింది. కామారెడ్డి ప్రాంతంలో ఎన్నో ఆందోళనలు, నిరసన ప్రదర్శనలు జరిగాయి. జాతీయ రహదారుల దిగ్బంధం, రైల్‌రోకో వంటి ఆందోళనలు అగ్రభాగాన నిలిచాయి. తెలంగాణ కోసం ఆత్మబలిదానం చేసిన కానిస్టేబుల్ కిష్టయ్యను స్మరించుకుంటూ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డిలోని నిజాంసాగర్ చౌరస్తాలో కిష్టయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

## 1వ తేదీ అమావాస్య సందర్భంగా సూర్య దేవాలయంలో చండీ హోమం..

విభారే న్యూస్ నవంబర్ 30 కర్నూలు జిల్లా ప్రతినిధి..01.12.2024 ఆదివారం అమావాస్య సందర్భంగా శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ఉదయం 9 గం లకు నవగ్రహ,లక్ష్మీ గణపతి,మూల మంత్ర సహిత చండీహోమం నిర్వహించబడును.ఈ చండీహోమం చేసుకోవటం వలన సమస్త శత్రు,రుణ, రోగ,బాధలు తొలగి నకల కార్య జయం కలుగుతుంది.అమ్మవారి అనుగ్రహం వలన ఆయురారోగ్య ఐశ్వర్యములు సిద్ధించి చండీ పరదేవత అనుగ్రహం కలుగుతుంది. హోమం ప్రధానంగా :-4000/-సంకల్పం :-116/- సంప్రదించవలసిన నెం:- డి.లక్ష్మీనరసింహ శర్మ:-8008774086 దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777.

## 01.12.2024 న సూర్య దేవాలయంలో గోపూజ సహిత దత్త హోమం..



విభారే న్యూస్ నవంబర్ 30 కర్నూలు జిల్లా ప్రతినిధి..శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీదివ్య ఆశీస్సులతో శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో గోపూజ సహిత దత్త హోమం అనగా 1-12-2024 జరుపబడును.. ఈఅమావాస్య హోమం భూతప్రేత,పిశాచ బాధా నివారణ జాతకి వాస్తు దోషనివారణ అన్ని ఆరోగ్య సమస్యల నివారణ,వైవాహిక సమస్యలు,కుటుంబ వృద్ధి, విద్య,వ్యాపారవృద్ధి, గురు బలం పెరగడం కోసం గోపూజ, గణపతి పూజ,దత్త తైలాభిషేక సహిత దత్త హోమం అన్ని విధాలా శుభదాయకం ఐశ్వర్యదాయకము. దత్త హోమం ప్రధానంగా -4000 దత్త హోమం సంకల్పం-216సంప్రదించవలసిన నెం:-సురేష్ శర్మ-6361047578..దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు..8896123777

## పదవి విరమణ పొందిన ఎస్సై,ఏ ఆర్ ఎస్ ఐ లను సన్మానించిన జిల్లా ఎస్పీ...

విభారే న్యూస్ నవంబర్ 30 కర్నూలు జిల్లా ప్రతినిధి..సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు సిబ్బంది పదవి విరమణ పొందడం అభినందనీయమని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ అన్నారు.ఈ సంధర్బంగా శనివారం పదవి వీరమణ పొందిన ఎస్సై,ఏ ఆర్ ఎస్ ఐ లను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.పోలీసుశాఖకు వారు అందించిన సేవలను జిల్లా ఎస్పీ కొనియాడారు.పదవీ విరమణ పొందినవారు..1)కర్నూలు హెడ్ క్వార్టర్ ఎస్సై - ఆర్. శ్రీనివాసులు.2)ఆర్మడు రిజర్వుడ్ ఆర్ ఎస్సై-ఎస్. సమీర్ భాషఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పదవీ విరమణ పొందిన సిబ్బందితో మాట్లాడుతూ కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ ని సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్,సిఐ లు ప్రసాద్,శివశంకర్,ఆర్ ఐలు సోమశేఖర్ నాయక్, నారాయణ,జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.ి4:25 జూఎ, 30/11/2024ి +91 93955 69189



# క్యాన్సర్ ను మొదటి దశలోనే గుర్తిస్తే నివారణ సాధ్యం

### స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ద్వారా బాధితులకు సర్జరీలు, కీమోథెరపీ సేవలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, నవంబరు, 30 : క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలోనే గుర్తిస్తే నివారణ సాధ్యం అని, జిల్లాలో ఏర్పాటు చేసిన స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శనివారం కర్నూలు వైద్య కళాశాలలో నిర్వహించిన స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ తొలి సదస్సులో ప్రివెంటివ్ ఆంకాలజీ మరియు ప్యాలియేటివ్ కేర్ అన్న అంశంపై జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ కర్నూలు జిల్లాలో ఏర్పాటు కావడం చాలా గర్వకారణం అన్నారు. రాష్ట్ర క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ తొలి వార్షిక సదస్సు క్యాన్సర్ నివారణ, చికిత్సా విధానాలు, నూతన ఆవిష్కరణలను తెలియజేసే గొప్ప వేదికగా నిలిచిందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.. క్యాన్సర్ పై రీసెర్చ్, నివారణ తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయడానికి ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని, కర్నూలు వైద్య కళాశాల వైద్య విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలోనే గుర్తించి నివారణ చేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు..ఇందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.. స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ద్వారా సర్జరీలు, కీమోథెరపీ వైద్య సేవలను అందించేందుకు సుమారు రూ.30 కోట్ల వ్యయంతో కూడుకున్న వైద్య పరికరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా తన దృష్టికి తీసుకొని వస్తే, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీకృష్ణ ప్రకాష్ తన స్వాగత ఉపన్యాసంలో మాట్లాడుతూ....ఈ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ద్వారా ప్రజలకు మంచి సేవలు అందుతాయని తెలియజేశారు. కర్నూలు పట్టణంలో ఉన్న ట్రిపుల్ ఐటీ డి ఎమ్ వతో అవగాహన ఒప్పందం కుదిరిందని,వారి సహకారంతో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగించి మెరుగైన వైద్య సేవలందించేలా కృషి చేస్తామని తెలిపారు. ట్రిపుల్ ఐటీ రిజిస్ట్రార్ కె.గురుమూర్తి మాట్లాడుతూ క్యాన్సర్ మహమ్మరి ద్వారా తన తల్లి,తండ్రులు మరణించడం జరిగిందని తెలుపుతూ తన సోదరుడు కూడా అమెరికాలో క్యాన్సర్ వ్యాధిపై రీసెర్చ్ చేస్తూ ఉన్నారని చెప్పారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ఉత్పత్తి చేసిన పంట ఉత్పత్తులను సేవించడం ద్వారా ఆరోగ్యం ఉంటుందన్నారు. 70 శాతం మేరకు క్యాన్సర్ వ్యాధులను సరైన సమయంలో గుర్తిస్తే వాటిని నివారణ చేసే అవకాశం ఉంటుందన్నారు.ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కర్నూలు జిల్లాలోని క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ అన్ని హంగులతో, పూర్తి వైద్య సదుపాయాలతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్యాన్సర్ ను మొదటి దశలోనే నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రివెన్షన్ టు పాలియేటివ్ ఇన్ అంకాలజీ అనే అంశంపై అన్ని విభాగాల వైద్య సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ క్యాన్సర్ బాధితులకు ఔట్ పేషెంట్ బయాప్సీ కూడా చేయడం జరుగుతుందన్నారు. క్యాన్సర్ ను పూర్తి స్థాయిలో గుర్తించి వాటిని నివారణకు సహకరించాలని ట్రిపుల్ ఐటీ రిజిస్ట్రార్ ను ఆసుపత్రి సూపరింటెండెంట్ కోరారు.వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి డా.చిట్టి నర్సమ్మ మాట్లాడుతూ క్యాన్సర్ పై సెమినార్ నిర్వహించడం చాలా మంచి విషయమని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజం కొరకు వైద్య పరీక్షలు ఎల్లప్పుడూ మంచి చేస్తాయని తెలిపారు. కలుషిత ఆహారం, నీరు, గాలి వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలునున్నాయని, వీటిని నియంత్రించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# శ్రీ ఎల్లమాంబేశ్వరి జ్యోతి లింగేశ్వర కార్తీక మాస పూజలు ముగింపు....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-నవంబర్ 30 ముగింపు కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులుభూమా నాగన్నఅమ్మవారికి ప్రత్యేక హారతులతోపూజలు చేసి ముగించారు ఈ సందర్భంగా ఏఈ నాగరాజు మాట్లాడుతూ దళితులను ఆలయ ప్రవేశం చేయించాలనిఅలా చేయనందుకు వారు చర్చిలు నిర్మించుకొని మతమార్పిడులు చేసుకోవడం జరుగుతున్నది. కావున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము దళిత గిరిజన ప్రజలను హిందూ దేవాలయాలలో ఆలయ ప్రవేశం జరిపించి పూజలు చేసేలా పూజారులకు ఆదేశాలు జారీ చేయాలని అలా చేస్తే హిందూ ధర్మం అభివృద్ధి చెందుతుందని నేను గత 18 సంవత్సరాల కింద శ్రీ ఎలమాంబేశ్వరి జ్యోతి లింగేశ్వర స్వామి దేవాలయం నిర్మించి పూజారులను పెట్టకుండా సర్వ మతాలకు చెందిన భక్తులను వారే స్వయంగా అమ్మవారిని స్వామివారిని పూజించుకునే విధంగా ఏర్పాటు చేశామని అలా చేయడం వలన సర్వ మతాలకు చెందిన భక్తులు అమ్మవారిని స్వామివారిని పూజించుకునే విధంగా ఏర్పాటు చేయడం వలన వేలాది మంది భక్తులు దేవాలయాలకు వచ్చి వారే స్వయంగా హారతులు పూజలు చేసుకొనుచున్నారని అదేవిధంగా మిగతా హిందూ దేవాలయంలో కూడా దళితులను ఆలయ ప్రవేశాలు జరిపించి సామాజిక న్యాయం జరిపించాలని కోరుతూ ప్రభుత్వ యంత్రాంగము పోలీస్ యంత్రాంగము ప్రతి గ్రామంలో ఉత్సవ సందర్భంగా ప్రహరీ చేసి సర్వ మతాలకు చెందిన భక్తులను హిందూ దేవాలయాలలో పూజలు జరిపే విధంగా పోలీస్ డిపార్ట్మెంట్ వారు రెవిన్యూ డిపార్ట్మెంట్ వారు చర్యలు తీసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక వనభోజన కార్యక్రమంలో జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే గారి జీవిత చరిత్రపై వ్యాసరచన వకృత్వ పోటీలు మాస్టర్స్ శ్రీజయం మనోజ్, చాముండేశ్వరి వారి ఆధ్వర్యంలో పోటీలను ఏర్పాటు చేయడం జరిగినది అందులో గెలుపొందిన విజేతలకు బహుమతులను సోమవారం రోజు శ్రీ విద్యాసదాత సామాజిక సంఘసంస్కర్త కాల్వ ఓం నారాయణ ఆర్థిక సౌజన్యంతో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేస్తామని తెలియజేశారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కంపెనీ..

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-నవంబర్ 30 ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా డోన్ పట్టణ సచివాలయం ఉద్యోగులు ఉదయం 6 గంటల నుండి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పెన్షన్ నుపంపిణి చేసే కార్యక్రమంలో భాగంగా మునిసిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ స్థానిక పాతపేట, తారకరామారావు నగర్, అయ్యప్ప స్వామి గుడి ఏరియాలో పాల్గొన్నారు. శనివారం సాయంత్రం 5 గం.లకు డోన్ పురపాలక సంఘం పరిధిలో 95.41% శాతం పెన్షన్లు పంపిణి చేసినట్లు ఆయన తెలిపారు.



## న్యూమోనియా బాధితురాలికి ఆర్థిక సాయం..

.విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-నవంబర్ 30 కష్టాల్లో ఉన్నావారిని ఆదుకోవడం మానవ ధర్మం అని స్ఫూర్తి సేవా సమితి వ్యవస్థపాక అధ్యక్షుడు స్ఫూర్తి మధు అన్నారు. డోన్ పాతబుగ్గ శివాలయం పూజారి అనిల్ శర్మ భార్య నందిని న్యూమోనియా వ్యాధిని ఆసుపత్రిలో చూపించుకోవడానికి ఆర్థిక భారం అయిందని స్థానికుల ద్వారా తెలుసుకున్న స్ఫూర్తి సభ్యులు దాతల సహకారంతో ముప్పై వేల రూపాయల ఆర్థిక సాయాన్ని శనివారం నాడు అనిల్ శర్మ తల్లిదండ్రులకు అందించారు. నందిని ఆరోగ్య పరిస్థితి గురించి సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన వెంటనే సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న దాతల దేవుళ్ళకు స్ఫూర్తి సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆర్ట్ రమణ, స్ఫూర్తి సభ్యులు భాస్కర్, రాము, చంద్ర, దిలీప్, శివయ్య, పూల లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఆదివారం అమావాస్య సందర్భంగా కార్యసిద్ధి ఆంజనేయ స్వామికి సింధూరార్చన..




విభారే న్యూస్ నవంబర్ 30 కర్నూలు జిల్లా ప్రతినిధి..నేడు ఆదివారం అమావాస్య సందర్భంగా సూర్యనారాయణ స్వామి దేవాలయంలో శ్రీ కార్యసిద్ధి ఆంజనేయ స్వామికి శత్రు నివారణ,బాలగ్రహ దోష నివారణ,శని గ్రహ దోష నివారణ, బుద్ధి,బలం,యశో,ధైర్యం, కార్యసిద్ధి, కొరకు ఉదయం 10 గంటలకు సింధూరార్చన జరుగును. పూజలో పాల్గొన్న భక్తులకు ఆంజనేయ స్వామి డాలరు సింధూరం ప్రసాదంగా ఇవ్వబడును.రుసుము 250-/ సంప్రదించవలసిన నెం :-అశోక్కుమారాచార్యులు9032577369..దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777.

## శ్రీశైల దేవస్థాన అన్నప్రసాద వితరణకు భక్తుల విరాళం..



విభారే న్యూస్ నవంబర్ 30 శ్రీశైలం..శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి అమ్మవార్ల దేవాలయంలో ప్రతినిత్యం జరిగే శాశ్వత అన్నప్రసాద వితరణ పథకానికి విరాళంగా రూ. 1,00,200/-లను జి. బాబు రాజేంద్రప్రసాద్, హైదరాబాద్ వారు అందజేశారు.ఈ మొత్తాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి జి.స్వాములుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు,శేషవస్త్రం, స్వామివారి ప్రత్యేక దర్శనం లడ్డు ప్రసాదం అందజేయబడ్డాయి.

## సూర్యనారాయణ స్వామి దేవాలయంను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి...



విభారే న్యూస్ నవంబర్ 30 కర్నూలు జిల్లా ప్రతినిధి..శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ దివ్య ఆశీస్సులతో మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తమ కుటుంబ సభ్యులతో కార్తీక మాసం సందర్భంగా శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంను దర్శించి ప్రత్యేక పూజలు జరుపుకున్నారు అలాగే కార్యసిద్ధి ఆంజనేయ స్వామి వారికి విశేషపంచామృత, అభిషేకములు,అర్చనలు,వడమాల సేవలు జరిగినవి. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులైనారు.ఆదివారం అమావాస్య కావడంతో నేడు కూడా అభిషేకాలు, సింధూర అర్చనలు జరుగునని దేవాలయం వారు తెలియజేశారు.

## ఆర్టీసీ డ్రైవర్ కు ఫిట్స్?బైకును ఢీకొన్న బస్సే

కర్నూలు,కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం వగరూరు సమీపంలో ఆర్టీసీ బడి బస్సులో ఉన్న విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది. బస్సు డ్రైవర్ కు ఫిట్స్ రావడంతో రోడ్డు పక్కన ఆపి ఉన్న బైకును ఢీకొంది. ఘటనలో విద్యార్థులు క్షేమంగా బయట పడడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. 108 అంబులెన్స్ వాహనంలో డ్రైవర్ ను ఎమ్మిగనూరు ఆస్పత్రికి తరలించారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**